01ATP20F_01ATP20F.qxd 20-05-2024 PM 10:48 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 21 మే 2024 పేజీలు : 04


# విహార యాత్రలో రాష్ట్రమంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులు

**- కేదార్‌నాథ్, బద్రినాథ్‌లో ఆలయాల సందర్శనం**







**అనంతపురం, మే 20 ప్రభాతవార్త బ్యూరో**

ఇన్నాళ్లు ఎన్నికల్లో బిజీబిజీగా గడిపిన రాష్ట్ర మంత్రి పెనుకొండ వైసీపీ అభ్యర్థి ఉషాశ్రీ చరణ్ విహార యాత్రలో రిలాక్స్ అవుతున్నారు. భర్త చరణ్‌రెడ్డితో కలిసి మంత్రి ఉషాశ్రీ చరణ్ ప్రస్తుతం భారతదేశంలోని ఉత్తరాఖండ్‌లోని కేధర్‌నాథ్, బద్రీనాథ్, రిషికేష్‌లోని దేవాలయాలలోని శివలిం గాన్ని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

విహార యాత్రలో మంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులు

## స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల వద్ద

# పటిష్టమైన భద్రత

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్**



స్ట్రాంగ్ రూము వద్ద పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, మే 20 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల దృష్ట్యా నగరంలోని జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన అత్యంత పటిష్టమైన భద్రత నిత్యం కొనసాగాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. సోమ వారం నగరంలోని జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి గౌతమిశాలితో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల వద్ద నిరంతరం నిఘా వుంచాలన్నారు. భద్రత ఏర్పాట్లు పకడ్బంధీగా చేపట్టాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రిటర్నింగ్ అధికారులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను విజిట్ చేయాలన్నారు. ఏవైనా సమస్యలు వున్న తమకు తెలియచేయాలని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి గౌతమిశాలి మాట్లాడుతూ స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన మూడంచల భద్రతను మరింత పటిష్టం చేయడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసిన చోట ఒక ఎంట్రీ, ఒక ఎగ్జిట్ మాత్రమే వుండాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు భద్రత పకడ్బందీగా వుండాలన్నారు. జెఎన్‌టియులో అడ్మిన్ భవనంలో వృధాగా వున్న రాళ్లను, చెక్కలను తొలగించాలన్నారు. కాంపౌండ్ వాల్‌కు పెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పిలు క్యాండిడేట్, ఎలక్షన్ ఏజెంట్ రూమ్‌ను తనిఖీ చేశారు. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా సూచికబోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం జెఎన్‌టియు ప్రధాన భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అబ్జర్వర్ల కోసం ప్రత్యేకంగా గదులను ఏర్పాటు చేయాలన్నారు. వర్షం వచ్చినా నీరు నిల్వ వుండకుండా టార్పాలిన్లతో కప్పి వేయాలన్నారు. కౌంటింగ్ రోజు నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలని, ఇందుకోసం పక్కాగా ఏర్పాట్లు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసేందుకు వచ్చే వారి కోసం విజిటర్స్ బుక్‌లు ఏర్పాటు చేయాలని అందులో ఏ విధమైన సమస్య వుందో రాయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, డిఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, ఏఆర్ ఎస్‌పి లక్ష్మీనారాయణరెడ్డి, రిటర్నింగ్ అధికారులు జి.వెంకటేష్, వెన్నెల శ్రీను, కరుణకుమారి, రాంభూపాల్‌రెడ్డి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్‌ఓ రమేష్‌రెడ్డి, నోడల్ అధికారులు ఓబుల్‌రెడ్డి, సురేంద్ర, భాస్కర్, గురుస్వామి శెట్టి, అప్పాజీ, మధుసూదన్, ఎహసాన్‌బాష, రూప్లా నాయక్, ఏఆర్‌ఓ శిరీష, ఎస్‌ఐసి డిఐఓ రవికుమార్, డిఎస్‌పి మునిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన

# లక్ష్మినరసింహస్వామి బ్రహోత్సవాలు

**- ఆమిద్యాల నుండి పెన్నహోబిళం శ్రీవారి ఉత్సవమూర్తులు - ఘనంగా కలశస్థాపన మహోత్సవం, స్వామివారికి ప్రత్యేక పూజలు**



ఆమిద్యాల నుంచి పెన్నహోబిళం చేరిన శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవ విగ్రహాలు



ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు ఏ.ఎన్.ద్వారకనాధాచార్యులు



లక్ష్మినరసింహ స్వామి మూలవిరాట్

**ఉరవకొండ, మే 20 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళ ంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్స వాలు స్వస శ్రీ క్రోధి నామ సంవత్స రం వైశాఖ శుద్ధ ద్వాదశి సోమ వారం శ్రీమద్ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అనాధిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని పెన్న హోబుళేసుని ఆలయంలో భద్రపరిచిన శ్రీదేవి, భూదేవి సమేత నారసింహుని ఉత్స వమూర్తులకు సాయంత్రం విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పల్లకీలో కొలు వుదీర్చిన అనంతరం ఆ గ్రామస్థులు వెంటరాగా మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ భారీ ఊరేగింపుగా పెన్నహోబిళ ంలోని ప్రధాన ఆలయానికి చేర్చారు. ఇక్కడ ఉత్స వమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు ప్రాకారోత్స వం నిర్వహించారు. ఉదయం స్వాస్తివాచకం, రక్షాబ ంధ నం, మత్స గ్రహణం, కలశస్థాపన మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వ హించి స్వామివారి మూలవిరాట్‌కు కొండ క్రిందగల ఉద్భవలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చ కులు ఎ.ఎన్.ద్వారకానా ధాచార్యులు, యం.బాలాజీ, గుండురావు స్వామి, వాసుస్వామి, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యమా.. లేక అలసత్వమా..?

**- గుంతలమయమైన పొలంలో ప్రమాదానికి నిలయంగా మారిన విధ్యుత్ స్థంబాలు**

**- వర్షాకాలం వీచే ఈదురు గాలులు కురిసే భారీ వర్షాలకు నెలకొరిగితే గ్రామాలన్నీ అంధకారమే**

**- చోద్యం చూస్తున్న ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు.. ఆందోళనలో రైతులు గ్రామీణలు**

గుంతలమయమైన పొలంలో ప్రమాదానికి నిలయంగా మారిన విధ్యుత్ స్థంబాలు



**పామిడి (పెద్దవడుగూరు), మే 20 ప్రభాతవార్త**

అదేదో మారుమూల ప్రాంతం అనుకుంటున్నారా.. కాదండీ బాబూ.. జాతీయరహదారి ప్రక్కనున్న విధ్యుత్ సభ్‌స్టేషన్.. సమీప ప్రాంతం గుంత లమ యమైన పొలం నందు పట్టణం , గ్రామీణ గృహ వినియోగ దారులు, రైతులకు సరఫరా చేయనున్న విధ్యుత్ స్థంబాలు ప్రమాదానికి నిలయంగా మారి రాను న్న వర్షాకాలం వర్షపునీటితో నీట మునిగి వీచే ఈదురు గాలు లకు నేలకొరిగి గ్రామాలన్నీ అంధకాంగా మారిపోవటానికి ప్రధాన కారణం కానున్నదే పెద్దవడుతూరు మండలం మిడుతూరు 11-కేవీ సభ్‌స్టేషన్. ఏపీఎస్పీడీసీఎల్ అధికారుల నిర్లక్ష్యమా.. లేక అలసత్వమా.. ఇక్కడి నుండి మండలంలోని అనేక గ్రామాలకు విధ్యుత్ సరఫరా అస్థవ్యవస్థం, ప్రమాద కరంగా మారిపోయి ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచు కొస్తుందో అంతు పట్టని విధంగా తయారైందన్నది పలువురి వాధన. విధ్యుత్ సరఫరాకు సంబందించిన విధ్యుత్ స్థంబాలు గుంతలమయమైన పొలంలో ఎలాంటి సపోర్ట్ లేకుండా నేల దిన్నెలపై ఉండటమే అందకు నిదర్శనం అంటున్నారు. ఇక్కడి 11-కేవీ సభ్‌స్టేషన్ నుండి పెద్దవడుగూరు, దిమ్మగుడి, ఆవులాం పల్లి ఫీడర్ల ద్వార వాటి పరిదిలోని గృహాలకు, రైతుల పొలాలకు విధ్యుత్ సరఫరా అవుతోంది. ఈ ఫీడర్లకు విధ్యుత్ సరఫరా అందించనున్న విధ్యుత్ స్థంబాలు అటు సభ్‌స్టేషన్‌కు ఇటు జాతీయరహదారి సమీప ప్రాంతం గుంతలమయమైన పొలంలో నేల దిన్నెలపై నరకానికి నకళ్ళు అన్న చం దం గా తయారయ్యాయి. ఉత్తర కాలువకు అనుకుని వరుసగా విధ్యుత్ స్థంబా లను అమర్చి వాటి ద్వార సభ్‌స్టేషన్ నుండి పెద్దవడుగూరు, దిమ్మ గుడి, ఆవులాంపల్లి ఫీడర్లకు విధ్యుత్ సరఫరా చేసే అవకాశాలు ఉన్నప్పటికీ గతంలో ఏపిసిడిసిఎల్ అధికారులు సమీప పొలం మధ్య విధ్యుత్ స్థం బాలను అమర్చటం ప్ర శ్నార్థకంగా మారిందని పలు వురు వాఖ్యాని స్తు న్నారు. సంబందిత పొల ం యజమాని జాతీ య రహదారి పనులకు తన పొలం నుండి మట్టిని త వ్వి తరలించుకునేం దుకు సమ్మతించటం కార ణం గా ఆ పొలం పూర్తిగా గుంతలమ యమవ్వటం ఫలితంగా నేల దిన్నెలపై వి ధ్యుత్ స్థంబాలు దర్శనమిస్తుండటం అధికా రుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్య ంగా నిలుస్తోంది. వర్షాకాలం సమీమిస్తున్న నేపద్యంలో వీచే ఈదురు గాలు లకు ఎలాంటి సపోర్ట్ లేకుండా నేల దిన్నెలపై ఉన్నటువంటి విధ్యుత్ స్థంబాలు నేలకొరగటం ఖాయం అని కురువన్ను వర్షాలకు గంతలమయమైన పొలం పూరిగా నీటమునిగి పెనుప్రమాదం సంభవించి రైతుల మోటర్లకు విధ్యుత్ సరఫరా నిలిచిపోయి, గ్రామాలు అంధకా రమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయాగ్రామాల ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సభ్‌స్టే షన్ సమీప ప్రాంతం గుంతల మయమైన పొలంలో ప్రమాదానికి నిలంగా మారిన విధ్యుత్ స్థంబాలను అక్కడి ఉత్తర కాలువకు అనుకుని అమర్చి సభ్‌స్టేషన్ నుండి పెద్ద వడు గూరు, దిమ్మ గుడి, ఆవులాంపల్లి ఫీడర్ల ద్వార వాటి గ్రామాల రైతులు, ప్రజలకు నిరం తర విధ్యుత్ సరఫరా చేయాల్సి న అవసరం ఎంతైనావుందని పలువురు కోరుతున్నారు.

# పోలీసులకు ఆహార కొరత కథనానికి స్పందించిన పోలీసు ఉన్నతాధికారులు

**అనంతపురం, మే 20 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లాలో తాడిపత్రిలో సోమవారం పోలీస్ సిబ్బందికి పూర్తిస్థాయిలో ఆహారం తయారు చేసి అందిస్తున్నారు. తాడిపత్రిలో పోలీసులకు ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్న పోలీసు అధికారులు సిబ్బంది ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వార్త దినపత్రిక పోలీసులకు ఆహార కొరత పేరుతో వార్త కథనంను ఆదివారం దినపత్రికలో రాష్ట్రస్థాయిలో ప్రచురించింది. ఈ వార్తకు స్పందించిన పోలీసు ఉన్నతాధికారులు తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద సోమవారం నుంచి వంట మనుషులను ఏర్పాటు చేసి పలు జిల్లాల నుంచి వచ్చిన పోలీసు అధికారులకు సిబ్బందికి ఆహ్వారాన్ని అందిస్తున్నారు. వార్త దినపత్రికలో వార్తను ప్రచురించడం వల్లే తమకు ఆహారము మంచి నీరు సౌకర్యాలు అధికారులు కల్పించారని పలువురు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పేర్కొన్నారు.






పోలీసుల కోసం సిద్ధం చేస్తున్న ఆహారం

# కౌంటింగ్ ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులదే కీలక పాత్ర

**- పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకే నిర్వహించాలి. - జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు.

**సత్యసాయిజిల్లా మే 20 ప్రభాతవార్త ప్రతినిధి**

జూన్ 4 న నిర్వహించే ఓట్ల కౌంటింగ్ నందు ఆయా నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారి కీలక పాత్ర పోషించాలనిజిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు.సోమవారం స్థానిక కలెక్టర్ కార్యలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జూన్ 4వ తేదిన నిర్వహించే కౌంటింగ్ నిర్వహణకు ముందస్తు ఏర్పాట్ల పై ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికాలరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో హిందుపురం రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,డిఆర్‌ఓ కొండయ్య,పెనుకొండ సబ్ కలెక్టర్ మరియు రిటర్నింగ్ అధికారి అపూర్వభరత్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఆయా నియోజకవర్గాల్లో లా అండ్ ఆర్డర్ మానిటరింగ్ చేయాలని,కౌటింగ్ సమయంలో రిటర్నింగ్ అధికారి ఏ నిర్ణయం తీసుకుంటే అదే తుది నిర్ణయమని తెలిపారు.ఎన్నికల కమీషన్ కౌంటింగ్ కు సంబందించి పలు విషయాలను పుస్తక రూపంలో ముద్రించిందని,ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా చదివి పరిజ్ఞానం పొందాలని తెలిపారు.కౌంటింగ్ కు సంబందించి ఈ నెల 24న కలెక్టరేట్‌లో వర్క్‌షాప్ జరుగుతందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి ఎమ్మార్వోలు,మున్సిపల్ కమీషనర్‌లు,ఎన్నికల డిప్యూటి తహసిల్దార్‌లతో పాటు అధికారులు హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రతి అధికారి తమ విధులను సవ్యంగా నిర్వహించారని,అలాగే కౌంటింగ్ సమయంలో కూడా పనిచేయాలని తెలిపారు.ఫలితాలు ప్రకటించిన అనంతరం సంబంధిత ఈవియంలు,వివిప్యాడ్ పటిష్టమైన బందోబస్తు ద్వారా స్టాంగ్ రూములకు చేర్చాలని తెలిపారు.అందుకు అవసరమైన సిబ్బందిని ముందుగా సిద్దం చేసుకోవాలని ఆదేశించారు.జూన్ 4న అబ్జర్వర్,పోటిలో ఉన్న వివిధ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేసుకొవాలని,పార్లమెంట్ కి సంబందించిన కౌంటింగ్ సిబ్బందికి ప్రత్యేకంగా ఉండాలి,కౌంటింగ్ సిబ్బందికి కూడా ప్రత్యేకమైన శిక్షణ కార్యక్రమాలు ఆయా నియోజకవర్గాల స్థాయిలో నిర్వహించాలని తెలిపారు.కౌంటింగ్‌లో పాల్గొనే ప్రతి వ్యక్తికి ఖచ్చితంగా గుర్తింపు కార్డు ఉండాలని,రాజకీయ పార్టీ ఏజెంట్ కూడా ఖచ్చితంగా గుర్తింపు కార్డు ఉండాలని తెలిపారు.డేటా ఎంట్రీ కి చురుకైన సిబ్బందిని నియమించుకొవాలని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ లేపాక్షి గురుకుల పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ,ధర్మవరం ఆర్డీఓ వెంకటశివసాయిరెడ్డి,మడకశిర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్,కదిరి,ఆర్డిఓ వంశీకృష్ణ తదితరుల పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 20-05-2024 PM 10:47 Page 1



## వేరుశనగ విత్తన శుద్ధి కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

ధర్మవరం రూరల్, మే 20 ప్రభాతవార్త



నాణ్యతను పరిశీలిస్తున్న వైవి.సుబ్బారావు

పట్టణంలోని విజేత అగ్రిటెక్ వేరుశనగ విత్తన శుద్ధి కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి వైవి.సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వేరుశనగ కాయల నాణ్యతను వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్లను పరిశీలించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. వేరుశనగ విత్తన నాణ్యత ప్రమాణాలను తప్పకుండా పాటించవలసినదిగా విత్తనశుద్ధి యాజమాన్యాం ఏపి సీడ్స్ సిబ్బందిని ఆయన ఆదేశించడం జరిగిందన్నారు. రైతులకు నాణ్యత గల వేరుశనగ విత్తనాలు ఇస్తేనే వారికి మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. ఎటువంటి లోటుపాట్లు ఉన్నా కూడా కచ్చితగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేరుశనగ విత్తనాలు నాణ్యత లోపం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య, ఏఈఓలు జగదీస్, అశ్విని, ఉపేంద్ర, ప్రతిభ ఏపిసీడ్స్ సిబ్బంది సురేష్, ప్రాసెసింగ్ ప్లాంట్ యజమానులు కొండారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - రాయితీ వేరుశెనగ విత్తన కాయల నాణ్యత పరిశీలనలో ఏవో జి.శుభకర్

ఉరవకొండ, మే 20 ప్రభాతవార్త



వేరుశెనగ విత్తనకాయల నాణ్యతను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి జి.శుభకర్

ఖరీఫ్ పంట కాలం ప్రారంభంన కాలంలోనే వర్షాలు కురుస్తున్నందున ప్రభుత్వం 40శాతం రాయితీతో ఇస్తున్న వేరుశెనగ విత్తన కాయలను పొంది సకాలంలో పంట పెట్టుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ సూచించారు. సోమవారం ఆయన మండలపరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి రైతులకు పంపిణీ చేయడానికి దిగుమతి చేసుకున్న వేరుశెనగ విత్తనకాయల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో జి.శుభకర్ మాట్లాడుతూ వేరుశెనగ కాయల బస్తాల్లో పుల్లలు, రాళ్లు, మట్టి పెల్లలు 4శాతంకు మించి ఉండరాదని, 74శాతం జర్మినేషన్ ఉండాలని విత్తన కాయల బస్తాలను దిగుమతి చేసుకోవడానికి ముందు వీటిని తప్పనిసరిగా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. మండలంలోని ప్రతి గ్రామానికి సరిపడనంత వేరుశెనగ విత్తన కాయల కేటాయింపులు జరిగాయని రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, సెల్‌ఫోన్ నంబర్, ధృవీకరణ పత్రంతో రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 24వ తేదీ నుంచి విత్తనకాయల పంపిణీ ప్రారంభమవుతుందని వివరించారు.

**జనతా అగ్రి సొల్యూషన్స్ ఫెర్టిలైజర్స్ దుకాణం తనిఖీ:**

ఆమిద్యాల గ్రామంలోని జనతా అగ్రి సొల్యూషన్స్ ఫెర్టిలైజర్స్ దుకాణాన్ని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమతిలేని పురుగుల మందులను విక్రయించరాదని అధీకృత డీలర్ ద్వారా తీసుకొచ్చిన సరుకులు మాత్రమే రైతులకు విక్రయించి వాటికి సంబంధించి బిల్లులు తప్పక ఇవ్వాలని నిబంధనలు ఉతీక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు పురుగుల మందులు, ఎరువులు ఇతరత్రా ఏ వస్తువులు కొన్నా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణం నుంచి బిల్లులను తప్పక తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## కారు ఢీకొని ద్విచక్రవాహన చోదకుడి మృతి

### - పట్టణ శివారు పాల్తూరు క్రాస్ రోడ్డులో ఘటన

ఉరవకొండ, మే 20 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మల్లికార్జున ఆచారి

కారు ఢీకొనడంతో ద్విచక్రవాహన చోదకుడు విడపనకల్లు మండలం ఉండబండ గ్రామానికి చెందిన మల్లికార్జున ఆచారి (65) మృతి చెందిన ఘటన పట్టణ శివారు పాల్తూరు క్రాస్ అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో సోమవారం చోటు చేసుకొంది. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...విడపనకల్లు మండలం ఉండబండ గ్రామానికి చెందిన వివాహాది శుభకార్యాలకు వంటలు చేసే వంట మాస్టర్ మల్లికార్జున ఆచారి తన సూపర్ ఎక్సెల్ ది ్వచక్రవాహంలో ఉరవకొండ పట్టణానికి వస్తుండగా అతను పట్టణ శివారు పాల్తూరు క్రాస్ రోడ్డు దాటి పట్టణం వైపునకు వస్తుండగా జాతీయ రహదారి గుండా అనంతపురం నుండి బళ్లారి వైపునకు వేగంగా వెళుతున్న కారు ఢీకొంది. దీంతో ఒక్కసారిగా ద్విచ క్రవాహనంతోపాటు గాల్లోకి ఎగిరిపడిన మల్లికార్జున ఆచారి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. దీంతో ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారును నడుపుతున్న వ్యక్తి కారును అక్కడే వదిలేసి పరారయ్యారు. మృతునికి భార్య సరస్వతి, వివాహితురాలైన కుమార్తె జయలక్ష్మి ఉన్నారు. విషయం తెలియగానే ఉరవకొండ ఎస్ఐ రాఘవేంద్రప్ప సిబ్బందితోపాటు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోసుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని భార్య సరస్వతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆరోగ్య సిబ్బందికు డెంగ్యూ నిర్ధారణ కిట్ల పంపిణీ

### - లక్షణాలున్న వారికి పరీక్షలు చేయాలని సూచించిన అధికారులు

ఉరవకొండ, మే 20 ప్రభాతవార్త



సిబ్బందికి డెంగ్యూ నిర్ధారణ కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, కొనకొండ్ల సీహెచ్‌సీల తోపాటు ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల్లోని 7 పీహెచ్ సీలకు 1,330 ఎన్ఎస్1 డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కిట్లను సోమవారం పంపిణీ చేయడం జరిగిందని మలేరియా సబ్‌యూనిట్ అధికారి బి.కోదండరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 50పడకల ప్రభుత్వకమ్యూనిటీ ఆసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ బి.ఎల్లోజీ చేతుల మీదుగా కిట్లను ఆరోగ్య సిబ్బందికి పంపిణీ చేశామన్నారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎన్ఎస్1 కిట్లను వినియోగించి పరీక్షలుచేసి వ్యాధినిర్ధారించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా వారు ల్యాబ్‌టెక్నీషియన్లు, ఆరోగ్యసిబ్బందికిసూచించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఆసుపత్రి ల్యాబ్‌టెక్నీషియన్ నాగవల్లి ఆశ,ఆసుప త్రి డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు మిడతల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## గరుడ, శేష, గజ వాహనంలో దర్శనమిచ్చిన చెన్నకేశవస్వామి

ధర్మవరం రూరల్, మే 20 ప్రభాతవార్త



రథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో వెలసి ఉనన్న శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఈ నెల 15వ తేది నుంచి 25వ తేది వరకు (11 రో జులు) ఆలయ ఈవో వె ంకటేశ్వరులు ఉభయ దాతలు, అర్చకులు,రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మణ్యం, సభ్యులు ద్వారా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల వేడుకల్లో 6వ రో జు సోమవారం ఉదయం అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్ వేత మంత్రాలు, మంగళవాయిద్యాలు నడుమ స్వామివారికి తొలి పజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ఉదయం గరుడోత్సవం, మధ్యాహ్నం శేష వాహనం, సాయంత్రం గజవాహనములలో ఆశీస్సులైన స్వామి వారిని రథోత్సవ కమిటీ, ఉభయ దాతలు, భక్తాదులు రతాన్ని లాగి ప్రారంభించారు. గరుడ వాహనమునకు 28 మంది దాతలు లక్ష్మిచెన్నకేశవ, గజవాహనమునకు వ్యవహరించారు. ఈ తరహాలోనే నేడు జరిగే అనగా మంగళవారం రథోత్సవ కార్యక్రమానికి భక్తాదులు నలుమూలల నుంచి తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆలయ ఈఓ, కమిటీ వారు కోరారు.

## వేరుశనగ కాయల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

అగళి, మే 20 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌లో పేద రైతులకు ప్రభుత్వం సబ్సిడి ధరలతో వేరుశనక్కాయలను 40 శాతం సబ్సిడితో పంపిణీ చేస్తోందని ఏఓ శేఖర్‌నాయక్ తెలిపారు. అందులో భాగంగా మండలంలోని 11 ఆర్‌బికె కేంద్రాల్లో రైతులు వెళ్లి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వెళ్లే రైతులు పట్టాదారు పాసుపుస్తకాల జెరాక్స్‌తోపాటు ఆధార్ జెరాక్స్, ఫోన్‌లను తీసుకెళ్లాలన్నారు. వీటన్నింటితో ఆర్‌బికె అధికారులు వేరుశనగ కోసం రిజిస్ట్రేషన్ చేసుకుంటారని తెలిపారు. 90 కెజిల వేరుశనక్కాయలను 9,500 రూపాయలకు ప్రభుత్వం ధర నిర్ణయించింది. అందులో 40 శాతం సబ్సిడి అంటే 3800 రూపాయలు పోను 30 కెజిల బస్తా 1710 రూపాయలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. అర ఎకరం పొలం ఉన్న రైతులకు ఒక బస్తా, ఎకరా పొలం ఉన్న రైతుకు రెండు బస్తాలు, రెండున్నర ఎకరాలు ఉన్న రైతుకలు మూడు బస్తాల ప్రకారం విత్తన కాయలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులు విత్తన కాయలను పొందవచ్చు అన్నారు. రైతులు వెంటనే అధికారులను సంప్రదించి సంబంధిత ఆర్‌బికె గోడౌన్‌ల ద్వారా నాణ్యమైన విత్తనాలను తీసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోండి

ధర్మవరం రూరల్, మే 20 ప్రభాతవార్త



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పట్టణంలో ఉన్న ప్రైవేట్ విద్యా పాఠశాలల యాజమాన్యం వారు విద్యా సంవత్సరం పూర్తికాకముందే విద్యార్థుల తల్లిదండ్రులు నుంచి వేలాది రూపాయలు ఫీజు వసూలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జ్ ఆర్డిఓకు ఏఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రధానంగా ప్రభుత్వం యొక్క నిర్ణయం ప్రకారం విద్యా సంవత్సరం పూర్తైన తర్వాత ప్రభుత్వ గడువు ఇచ్చినప్పుడు మాత్రమే ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యం వారు అడ్మిషన్లు చేసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలు తుంగలోపు తొక్కి పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం యదేచ్ఛగా అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు అక్రమ అడ్మిషన్లు పాల్పడుతున్నటువంటి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి స్టూడెంట్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరి, మురళీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనం కొరకు పేర్లను నమోదు చేసుకోండి

### - మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్

బెలుగుప్ప, మే 20 ప్రభాతవార్త

ఖరీఫ్ పంటకాలానికి బెలుగుప్ప మండలానికి 1800 క్వింటాళ్లు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం కొరకు కేటాయించడం జరిగింది. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు 40 శాతం సబ్సిడిపై వేరుశనగ విత్తనాలను అందించడం జరుగుతుంది. ఒక క్వింటా పూర్తి ధర 9500గా ప్రభుత్వం వారు నిర్ణయించడమైనది. ఇందులో 40 శాతం అనగా 3800 సబ్సిడి పోను రైతు తన వాటాగా 5700 చెల్లించాలి. ఒక రైతుకి గరిష్టంగా 3 బస్తాలు ఇవ్వడం జరుగుతుంది. మూడు బస్తాలకుగాను రైతులు 5130 చెల్లించాలి, వేరుశనగ విత్తనం కావలసిన రైతులు వారి పేర్లను సంబంధిత గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలపడమైంది. ఈ నెల 24వ తేదీ నుంచి ఆ గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల్లో వేరుశనగ విత్తన పంపిణీ జరుగుతుంది.

## వేరుశనగ విత్తన కాయ కోసం దరఖాస్తు చేసుకోండి

### - వ్యవసాయ అధికారి

పుట్టపర్తి రూరల్ మే 20 ప్రభాతవార్త

వేరుశనగ విత్తన కాయల కొరకు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలో నమోదు చేయించుకోవాలని పుట్టపర్తి మండల వ్యవసాయ అధికారి వెంకటబ్రహ్మం సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.20వ తేదీ నుండి విత్తన కాయల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని వేరుశనగ పంట వెయ్యాలని ఆసక్తి ఉన్న రైతులు రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని అందుకోసం రైతు పట్టాదారు పాసుసుస్తకం ఆధార్,రైతు ఫోన్ నెంబర్ను తీసుకొనివెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కావున రైతులు వెంటనే ఈ విషయాన్ని గ్రహించి సద్వినియోగం చేసుకొవాలని కొరారు.

## ప్రారంభమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

రాయదుర్గం, మే 20 ప్రభాతవార్త:



ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారు

పట్టణంలోని కోటలో ఉన్న ప్రసిద్ధి చెందిన శ్రీ ప్రసన్నవెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా సాయంకాలం 6గంటలకు కన్యా నిశ్చియం, కంకణ ధారణ కార్యక్రమాన్ని శ్రీ భక్త మార్కేండేయ స్వామి దేవాలయంలో పద్మశాలి ఆడపడుచుతో నిర్వహించారు. దీంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైయ్యాయని, ఆలయ అర్చకులు, కమిటి సభ్యులు పేర్కొన్నారు. అలాగే నేడు 21న మంగళవారం సాయంకాలం 6.30గంటలకు ధ్వజారోహణ, సింహ వాహనోత్సవం, 22న సాయంకాలం సూర్యప్రభ వాహనోత్సవం, 23న శేష వాహనోత్సవం, 24న హనుమద్ వాహనోత్సవం, 25న ఉదయం 11.30నిమిషాలకు శ్రీవారి కళ్యాణోత్సవం మరియు సాయంకాలం గరుడ వాహనోత్సవం, 26న గజేంద్ర వాహనోత్సవం, 27న ఉదయం 11గంటలకు మడుగు తేరు మరియు సాయంకాలం 4గంటలకు బ్రహ్మరథోత్సవం, 28న పారాటోత్సవం, అశ్వవాహనోత్సవం, బాణాసంచా వేడుక, 29న ఉదయం 8గంటలకు వసంతోత్సవం మరియు కంకణ విసర్జన, చక్రస్నానము, సాయంకాలం మయూర వాహనోత్సవం, 30వ తేదీన రాత్రి 8గంటలకు సప్త ప్రాకారోత్సవం మరియు శయనోత్సవంతో స్వామివారి వేడుకలు ముగుస్తాయని వారు పేర్కొన్నారు. కావున భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

## నేడు నరసింహ జయంతి వేడుకలు...

రాయదుర్గం, మే 20 ప్రభాతవార్త:



మండలంలోని మల్లాపురం గ్రామ పంచాయితీ పరిధిలో వెలసిన శ్రీ విప్రమలై లక్ష్మి నవనరసింహస్వామి దేవాలయంలో శ్రీ నరసింహస్వామి జయంతి వేడుకలను నేడు(మంగళవారం)నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి గౌరవాధ్యక్షులు రామ్మూర్తి స్వామిజి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయం 10గంటలకు శ్రీ స్వామివారికి లక్షతులసి అర్చన, మహా మంగళహారతి మరియు సాయంకాలం 5గంటలకు శ్రీ నరసింహస్వామి జయంతోత్సవం కార్యక్రమాలు చేపడుతామన్నారు. బుధవారం ఉదయం 9గంటలనుండి శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని, కావున భక్తాదులు అందరూ ఈ కార్యక్రమాలకు విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని రామ్మూర్తి స్వామిజి కోరారు.

## మండలానికి చేరిన విత్తన వేరుశనగ

బ్రహ్మసముద్రం మే 20 ప్రభాతవార్త,



వేరుశనగను పరిశీలిస్తున్న అధికారులు

మండంలో రైతులకు ఖరీఫ్ సీజన్‌లో రైతుల పంటపొలాలో విత్తడానికి అవసరమైన విత్తనవేరుశనగ మండలానికి 4300 క్వింటాళ్ళు వేరుశనగ అలాట్ చేసినట్టు ఏఓ సరిత తెలిపారు. రైతులకు అవసరమైన వేరుశనగ పంచాయితీలకు చేరుకొన్నట్టు తెలిపారు.ఒక క్వింటాల్ వేరుశనగ సబ్సిడీపోను 5700 లకు రైతులకు అందించనున్నట్టు తెలిపారు అవసరమైన రైతులు సచివాలయంకు వెళ్ళి రిజిస్టర్‌చేసుకోవాలని తెలిపారు.

## అమిలినేని సురేంద్రబాబు గెలవాలని ఉడిపిలో ప్రత్యేక పూజలు

బ్రహ్మసముద్రం మే 20 ప్రభాతవార్త,



ఉడిపిలో మండల కన్వీనర్ శ్రీరాములు

మండలానికి చెందిన నాయకులతో కలిసి తెదేపా మండల కన్వీనర్ శ్రీరాములు ఉడిపిలోని శ్రీ కృష్ణ మఠంలో కళ్యాణదుర్గం తెలుగుదేశంపార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అత్యదిక మెజారిటీతో గెలవాలని మండల నాయకులు వన్నూరుస్వామి,వనిత మల్లికార్జున,రామ్మోహన్‌చౌదరి,సురేంద్ర, మల్లారెడ్డి, నాగరాజు,అంకె ఎర్రిస్వామి ప్రత్యేకపూజలు జరిపించారు.

## ఓటియస్‌పై అదికారులతో సమీక్షసమావేశం

బ్రహ్మసముద్రం మే 20 ప్రభాతవార్త,



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

మండంలోని ఎంపిడీఓ కార్యాలయంలో ఎంపిడీఓ దాసానాయక్,ఏఓ నందకిషోర్ పంఛాయితీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టేంట్‌లతో ఓటియస్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు గతంలో ఓటియస్ రిజిస్ట్రేషన్‌చేసిన వాటికి డబ్బులు కట్టనివారికి మెమోలు అందించిన అనంతరం డబ్బులు కట్టకుండా ఎందుకు అలస్యం చేశారో వివరణ అందించాలని అన్నారు.ఇంకా ఎవరైనా ఓటియస్ రిజిస్ట్రేషన్ చేసుకొనేవారువుంటే చేయించాలని తెలిపారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

కంబదూరు, మే 20 ప్రభాతవార్త

మండలంలోని మర్రిమాకులపల్లి గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు తన సిబ్బందితో కలసి ఎస్ఐ ఆంజినేయులు పేకాట స్థావరాలపై మూకుమ్మడి దాడి చేసినట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. 12 మంది కలసి పేకాట ఆడుతుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని వారి నుంచి రూ.55 వేల 150లు, 7 బైకులు, స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. జిల్లా ఎస్పీ గౌతమిశాలి వారి ఆదేశానుసారం ఈ దాడులు నిర్వహించామని ఆయన చెప్పారు. పట్టుబడిన పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం కళ్యాణదుర్గం కోర్టుకు తరలించామని ఆయన తెలియజేశారు.



పట్టుకున్న పేకాట రాయుళ్లను చూపుతున్న పోలీసులు

## పట్టణంలో పోలీసులు కార్డెన్‌సర్చ్



స్థానికులతో మాట్లాడుతున్న పోలీసులు

హిందూపురం టౌన్, మే 20 ప్రభాతవార్త

పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో సోమవారం హిందూపురం ఒకటవ పట్టణ, రెండవ పట్టణ సిఐల ఆధ్వర్యంలో కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా పలు ప్రాంతాల్లో కార్డెన్‌సర్చ్ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగమే కార్డెన్‌సర్చ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సిఐ శ్రీనివాసులు, రెండవ పట్టణ సిఐ రియాజ్‌అహ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పి.సడ్లపల్లిలో శ్రీచౌడేశ్వరిదేవి మహోత్సవాలు ప్రారంభం

లేపాక్షి, మే 20 ప్రభాతవార్త



ప్రత్యేక అలంకరణలో శ్రీచౌడేశ్వరిదేవి

మండల పరిధిలోని పి.సడ్లపల్లి గ్రామంలో శ్రీచౌడేశ్వరిదేవి ఉత్సవాలు సోమవారం సాయంత్రం గంగ పూజతో ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు శ్రీచౌడేశ్వరిదేవి ఉత్సవాలు జరుగుతాయని గ్రామ పెద్దలు తెలిపారు. ఇందులో భాగంగా శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. 21వతేదీ మంగళవారం ఉదయం 5 నుండి 6 గంటల మధ్య గావు కార్యక్రమం జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం 9 గంటల నుండి



కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

శ్రీచౌడేశ్వరిదేవి గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సడ్లపల్లి గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని గ్రామపెద్దలు తెలిపారు.

## ఈ నెల 24 నుండి సబ్సీడి వేరుశెనగ పంపిణీ...

రాయదుర్గం రూరల్, మే 20 ప్రభాతవార్త:

ఈ నెల 24వ తేదీ నుండి సబ్సీడి వేరుశెనగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఓ మహేంద్ర సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం నుండి అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులు విత్తన వేరుశెనగ రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించామన్నారు. చిన్న, సన్నకారు కౌలు రైతులు విత్తన పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రైతు భరరోసా కేంద్రం వద్ద విత్తన పంపిణీపై అవగాహన కల్పించేలా బ్యానరున్ల ఏర్పాటు చేశామన్నారు. మండలంలో 789మంది రైతులు రిజిస్ట్రర్ చేసుకోగా 702.60 వేరుశెనగకు ప్రతిపాదనలు పంపించామన్నారు. 0-0.5ఎకరాలు ఉన్న రైతుకు 30కేజీల ఒక బ్యాగ్, 0.5-1.0ఎకరాలు ఉన్న రైతుకి 30కేజీల బ్యాగులు రెండు, 1.01ఎకరాలు పైనున్న రైతులకి 30కేజీల బ్యాగులు మూడు పంపిణీ చేజయడం జరుగుతుందన్నారు. 30కేజీల ఒక బ్యాగ్ పూర్తి ధర రూ.2,850కాగా అందులో సబ్సీడి రూ.1,140పోగా మిగిలిన రూ.1,710చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అధికార పార్టీకి అనుకూలంగా లేమని మూడు నెలలుగా జీతాలు ఆపిన కాంట్రాక్టర్....

### ఇబ్బందుల్లో శ్రీరామిరెడ్డి వాటర్ సప్లై ఎంప్లాయిస్....



జిల్లా ఎన్నికల అధికారికి వినతిత్రం ఇస్తున్న శ్రీరామిరెడ్డి ఎంప్లాయిస్ సభ్యులు..

కణేకల్లు, మే 20 ప్రభాతవార్త:

నీలకంటాపురం శ్రీరామిరెడ్డి సాగునీటి పైప్‌లైన్ కింద పని చేసే ఉద్యోగులు అధికార పార్టీకి అనుకూలంగా లేమని మూడు నెలలుగా జీతాలు ఆపిన కాంట్రాక్టర్ శివశంకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కి మరియు జిల్లా ఎన్నికల అధికారికి వినతిపత్రం సమర్పించిన శ్రీరామిరెడ్డి ఎంప్లాయిస్ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీకి అనుకూలంగా లేమనే ఉద్దేశ్యంతో 21మంది కార్మికులకు మూడు నెలల నుండి వేతనాలు వేయకుండా కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ శివశంకర్‌రెడ్డి పై చర్యలు తీసుకోవాలన్నారు. మూడు నెలలు బకాయి వేతనాలు, పిఎఫ్ 13శాతం వేయాలి, రాజకీయ కక్ష్యతో ప్రతి కార్మికుని నుంచి రూ.2,200కోత కోస్తున్న సొమ్మును కార్మికులకు చెల్లించాలి, 2023-24డిసెంబర్, జనవరి నెలల జీతాలు ఎవ్వరు వేస్తారన్నది కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఫేస్-4కింద రాయదుర్గం, కళ్యాణదుర్గం డివిజన్ లో లైన్ మెన్లు, పంపు ఆపరేటర్లు, ఫిట్టర్లుగా దాదాపు 195మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వాటర్ లీకులు అయితే మెటిరియల్ కార్మికులే తెచ్చుకొని వేయాలని కార్మికులను వేధిస్తున్నారని వాపోయారు. ఇది సరయైనది కాదని ప్రశ్నిస్తే కార్మికులకు జీతాలు కట్ చేస్తున్నారన్నారు. ఫేస్-4కు కాంట్రాక్టర్ శివశంకర్‌రెడ్డి వచ్చినప్పటి నుండి కార్మికులు, అధికారి పార్టీకి అనుకూలంగా లేరనే కార్మికుల పట్ల కక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ 21మంది కార్మికులు జతాలు వేయకుండా మరియు వేసినవారికి రూ.2,200చొప్పున ప్రతి కార్మికుని నుండి కోత కోస్తూన్నాడన్నారు. బకాయి వేతనాలు 21మందికి మూడు నెలలు వేతనాలు చెల్లించేటట్లు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కలెక్టరుకి మెమోరాడం ఇచ్చామని, కావున ఏ సమస్యనైనా మీరు కలెక్టర్‌తోనే మాట్లాడాలని కాంట్రాక్టర్ శివశంకర్‌రెడ్డి కార్మికులకు చెబుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఓబులు, ఆ సంఘం గౌరవ అధ్యక్షులు గంగాధర, మాజీ అధ్యక్షులు ఎర్రిస్వామి, జిల్లా అధ్యక్షులు బాలయ్య, మాజీ అద్యక్షులు నాగరాజు, జి.రాము, వన్నూరుస్వామి, నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 'రాజుయాదవ్' చిత్రం అందరినీ అలరిస్తుంది: మెగాస్టార్

బుల్లితెర కమల్‌హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్‌శ్రీను హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'రాజుయాదవ్'తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై కె.ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లేపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. మే 24న రాజు యాదవ్ విడుదల కానుంది.
తాజాగా గెటప్ శ్రీను, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారిని కలిశారు. ఈ సందర్భంగా 'రాజు యాదవ్' టీంకు శుభాకాంక్షలు తెలియ



జేస్తూ ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు మెగాస్టార్ చిరంజీవి. గెటప్ శ్రీను.. ఈ పేరు తలచుకోగానే జబర్దస్త్‌లో రకరకాల గెటప్పులు, హావభావాలు, గొంతులు, యాస మార్చి నటిస్తూ నవ్వించే నటుడు మన కళ్లముందు కనబడతాడు. వినోదం పంచుతుంది. మే 24న విడుదలయ్యే రాజు యాదవ్ చిత్రం మీ మెప్పు పొందుతుందని, తను హీరోగా మీ మన్నలని అందుకుంటాడని నేను ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా నిర్మాతలకు, దర్శకుడు కృష్ణమాచారికి, యూనిట్ అందరికీ నా అభినందనలు, శుభాకాంక్షలు. 'శ్రీను ఆల్ ది వెరీ బెస్ట్' అని తెలియజేశారు చిరంజీవి.
ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ ఏపీ, తెలంగాణలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.
స్టార్ కంపోజర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి అద్భుతమైన ఆల్బమ్ అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. రాజు యాదవ్.. లవ్, కామెడీతో పాటు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలతో అలరించనుంది.
సాయిరామ్ ఉదయ్ డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి బొంతల నాగేశ్వర రెడ్డి ఎడిటర్. నటీనటులు: గెటప్ శ్రీను, అంకిత ఖరత్, ఆనంద చక్రపాణి, రాకెట్ రాఘవ, మిర్చి హేమంత్, జబర్దస్త్ సన్నీ, సంతోష్ కల్వచెర్ల, కల్యాణ్ భూషణ్, శ్రీమణి, పవన్ రమేష్, ఉత్తర ప్రశాంత్ తదితరులు. రచన, దర్శకత్వం: కె.కృష్ణమాచారి, నిర్మాతలు: ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి, ఏపీ, తెలంగాణ రిలీజ్, బన్నీవాస్, బ్యానర్లు: సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, డీవోపీ: సాయిరామ్ ఉదయ్: డి.ఎఫ్.టెక్, సాహిత్యం: చంద్రబోస్, కాసర్ల శ్యామ్, ఎడిటర్ డిజైనర్: శ్రీనాగేంద్ర తంగేళా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: విప్లవ్, గాయకులు: చంద్రబోస్, రామ్ మిరియాల, రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ, యశస్వి కొండేపూడి.

## నిర్మాత బి.ఎ.రాజు 3వ వర్ధంతి

బి.ఎ.రాజు.. సినీ జర్నలిస్టుగా, పిఆర్‌ఒగా, పత్రిక వెబ్‌సైట్ అధినేతగా, నిర్మాతగా తనదైన స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి. తెలుగు సినీపరిశ్రమలో 40 యేళ్లపాటు నంబర్‌వన్ స్థానంలో చక్రం తిప్పటం ఆయనకే సాధ్యమైంది. సూపర్‌స్టార్ కృష్ణ నుంచి అందరి అగ్రహీరోలతో పనిచేసిన అనుభవం ఆయనకే సొంతం. అందరినీ కలుపుకునిపోతూ వివాదాలకు దూరంగా ఉంటూ అజాత శతృవుగా తనదైన మార్క్



క్రియేట్ చేశారు. బి.ఎ.రాజు. సూపర్ స్టార్ కృష్ణ వద్ద పబ్లిసిటీ వ్యవహారాలను చూసే పిఆర్‌ఓగా సినీ కెరీర్‌ని ఆరంభించిన బి.ఏ.రాజు ఆ తర్వాత ఆయన ప్రోత్సహంతోనే సినీ పాత్రికేయుడిగా రాణించారు. చిత్రపరిశ్రమ ప్రముఖులందరితో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ, ముఖ్యంగా ఎవర్‌గ్రీన్ సూపర్ స్టార్ కృష్ణ, సూపర్‌స్టార్ మహేష్ బాబులతో మంచి అనుబంధం ఉండేది. మే 21న ఆయన 3వ వర్ధంతి. అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు.

# 'ఎన్టీఆర్ నీల్' మూవీ ఆగస్ట్ నుంచి షూటింగ్

ప్రపంచ వ్యాప్తంగా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ఉండే క్రేజ్, ఫ్యాన్ బేస్ ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అంచనాలకు అనుగుణంగానే తారక్ భారీ, క్రేజీ సినిమాలను లైనప్ చేస్తున్నారు. 'ఎన్టీఆర్ నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీ ప్రారంభం కానుంది. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఎన్టీఆర్ నీల్ మూవీ షూటింగ్‌ను ఆగస్ట్ 2024 నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. తారక్ బర్త్‌డే రోజున ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్‌నిస్తూ మేకర్స్ ఇచ్చిన ఈ అప్‌డేట్ అందరికీ థ్రిల్లింగ్‌గా అనిపించింది. అభిమానులు, సినీ ప్రేమికులు అంచనాలను మించేలా సినిమాను రూపొందించనున్నారు. ఎన్టీఆర్‌కున్న మాస్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆన్ స్క్రీన్‌పై ప్రెజెంట్ చేస్తూ యూనిట్ మాస్ క్రేజ్ క్రియేట్ చేసి దాన్ని మరో రేంజ్‌కు తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు డైరెక్టర్ ప్రశాంత్ నీల్.



వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ సినీ ఇండస్ట్రీలో సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందని అభిమానులు, ప్రేక్షకులు భావిస్తున్నారు. కె.జి.యఫ్ సినిమాకు ధీటుగా భారీ స్కేల్‌తో అద్భుతమై సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇచ్చేలా సినిమాను తెరకెక్కించటానికి ప్లానింగ్ జరుగుతోంది. ఎన్టీఆర్ స్టార్ పవర్, ప్రశాంత్ నీల్ డైరెక్షన్ విజయనరేతో రూపొందనున్న ఎన్టీఆర్ నీల్ మూవీ ఇండియన్ సినిమాలోనే సరికొత్త సినిమా ఎలా ఉండబోతుందో చూడాలనే కుతూహలం అభిమానులతో పాటు అందరిలోనూ పెరిగిపోతుంది. ఎన్టీఆర్ ప్రస్తుతం, దేవర, వార్ 2సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్‌లో పాల్గొంటారు.



నభా నటేష్ నయా లుక్

# 'గుడ్ బ్యాడ్ అగ్లీ' పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్

స్టార్ హీరో అజిత్ కుమార్‌తో భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్మాణ సంస్థలతో ఒకటైన మైత్రీ ఈ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్‌లో మొదలైన ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.
తాజాగా మేకర్స్ ఫ్యాన్స్‌కి బిగ్‌సర్‌ప్రైజ్ ఇచ్చారు. 'గుడ్ బ్యాడ్ అగ్లీ'ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. టైటిల్‌కి తగ్గట్టు అజిత్‌ని మూడు డిఫరెంట్ వెరియేషన్స్‌లో పవర్‌ఫుల్‌గా ప్రజెంట్ చేసిన ఫస్ట్‌లుక్ అదిరిపోయింది. ఫస్ట్‌లుక్‌లో వైబ్రెంట్ అవుట్ ఫిట్స్, చేతినిండా టాటూస్, షెడ్స్ ధరించి ఎదురుగా వున్న వెపన్స్‌తో అమెజింగ్‌గా కనిపించారు. అజిత్. మూడు లుక్స్‌తో మూడు డిఫరెంట్ వేరియేషన్స్‌తో మెస్మరైజ్ చేశారు. సినిమాపై చాలా క్యురియాసిటీ పెంచిన ఈ పవర్ ఫుల్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌లలో ఒకటి రూపొందనున్న ఈ చిత్రానికి టాప్



టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు. అభినందన్ రామానుజం డీవోపీగా పనిచేస్తుండడగా, విజయ్ వేలు కుట్టి ఎడిటర్. ఈ చిత్రం 2025 సంక్రాంతి విడుదల కానుంది.
తారాగణం:
సాంకేతిక సిబ్బంది: రచన అండ్ దర్శకత్వం: అధిక్ రవిచంద్రన్, డీవోపీ: అభినందన్ రామానుజం, సంగీతం: దేవీ శ్రీ ప్రసాద్, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి,ప్రొడక్షన్ డిజైనర్: జీఎం శేఖర్, స్టంట్స్: సుప్రీం సుందర్, కలోయన్ వోడెనిచరోవ్, స్టైలిస్ట్: అనువర్ధన్/ రాజేష్ కమర్సు, పీఆర్వో: సురేష్ చంద్ర, పీఆర్వో(తెలుగు): వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్‌షో, మార్కెటింగ్ (తమిళం): డి.వన్, సౌండ్ డిజైన్: సురేన్, స్టిల్స్: జి.ఆనంద్ కుమార్, పబ్లిసిటీ డిజైన్స్: ఎడిఆఫ్‌ఎక్స్ స్టూడియో, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: దినేష్ నరసింహన్, సిఈవో: చెర్రీ, నిర్మాతలు: నవీన్ యెర్నేని-వై రవిశంకర్.

# 'యేవమ్' చిత్రంలో 'వశిష్ట ఎన్ సింహ'గా యుగంధర్

రీసెంట్‌గా మహిళలను ఉద్దేశించి 'ఆడపిల్లనే అయితే ఎంటా' అనే హుక్ లైన్‌తో చాందినీ క్యారెక్టర్ పోస్టర్‌ను, అలాగే హాట్‌లుక్‌లో 'నాబాడీ సూపర్ డీలక్స్' అంటూ ఆషు రెడ్డి పోస్టర్‌ను అలానే అలాగే పోలీస్ ఆఫీసర్‌గా ఆక్టర్ భరత్‌తో 'ఇన్ ఏ క్రైమ్ దేర్ ఆర్ నో కోఇన్సిడెన్సేస్' అని పోస్టర్ రిలీజ్ చేశారు. ఆ పోస్టర్స్ అన్నింటికీ విశేష స్పందన లభించింది. ఇప్పుడు అదే తరహాలో మరో వైవిధ్యమైన క్యారెక్టర్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కన్నడ రాయల్ స్టార్ వశిష్ట ఎన్ సింహను 'యుగంధర్' లుక్‌లో పంచకట్టులో చేతిలో దమరుకం పట్టుకుని 'ఏం ? నేను సరిపోనా? అనే హుక్‌లైన్‌తో మరో పోస్టర్ లాంచ్ చేశారు. పిడిపి, సిస్పెస్ ఉమ్మడి బ్యానర్లలో నవదీప్, పవన్ గోపరాజు నిర్మాణంలో ఈ 'యేవమ్' జరుగుతుంది. ప్రకాష్ దంతులూరి యేవమ్‌కి దర్శకత్వం వహించారు. ఒక్క పక్క హీరోగా చేస్తూ కూడా మరో పక్క నవదీప్ ఇలా ఈ సినిమా నిర్మాణంలో భాగం అవ్వడం, ఈ 'యేవమ్' కథకి ఉన్న పోటెన్షియాలిటీని చెప్పకనే చెప్తుందా అనేది చూడాలి. తారాగణం: చాందిని చౌదరి, వశిష్ట సింహ, జై భరత్ రాజ్, ఆశురెడ్డి, గోపరాజు రమణ, దేవి ప్రసాద్, కల్పలత తదితరులు. నిర్మాతలు: నవదీప్, పవన్ గోపరాజు, కథ-స్క్రీన్‌ప్లే- దర్శకత్వం : ప్రకాష్ దంతులూరి, సినిమాటోగ్రాఫర్: ఎస్.వి. విశ్వేశ్వర్, సంగీత దర్శకుడు: కీర్తనశేష్, నీలేష్ మందలపు, ఎడిటర్: సుజనా అడుసుమిల్లి, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: రాజుపెనుమత్స, పీఆర్‌ఓ: ఏలూరు శ్రీను- మాడూరి మధు.



# 'డియర్ ఉమ' స్పెషల్ పోస్టర్, సాంగ్ విడుదల'

అనంతపురం నుంచి వచ్చిన అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగమ్మాయి సుమయా రెడ్డి నిర్మాతగా, హీరోయిన్‌గా కథా రచయితగా 'డియర్ ఉమ' చిత్రంతో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు.
సుమయా రెడ్డి, పృథ్వీ అంబర్ హీరో హీరోయిన్లుగా సుమ చిత్రం ఆర్ట్ బ్యానర్ మీద సుమయా రెడ్డి నిర్మించిన చిత్రం డియర్ ఉమ, ఈ చిత్రానికి సాయి రాజేష్ మహాదేవ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పోస్టర్, టీజర్, నవ్వుతుంటనే అనే సాంగ్ అందరినీ ఆకట్టుకున్నాయి.
సుమయా రెడ్డి పుట్టిన రోజు (మే 18) సందర్భంగా డియర్ ఉమ నుంచి స్పెషల్ పోస్టర్, సాంగ్ రిలీజ్ చేశారు. సుమయా రెడ్డి బర్త్‌డే సందర్భంగా రిలీజ్ చేసిన నీవెవ్వరో అనే మెలోడీ పాట శ్రోతలను ఆకట్టుకునేలా ఉంది. ఈ మూవీ నుంచి వస్తోన్న ప్రతీ అప్డేట్ ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేస్తోంది. మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీని చూడబోతున్నా మనే హింట్‌ను చిత్రయూనిట్ ఇస్తోంది. ఈ మూవీతో కథా రచయితగా సమయా రెడ్డి తన అభిరుచిని చాటుకునేలా ఉన్నారు. నిర్మాతగా సుమయా రెడ్డికి ఇది మొదటి చిత్రమే అయినా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో రిచ్‌గా,భారీ స్థాయిలో సినిమాను నిర్మించారు. ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా వుంది. ఈ సినిమాకి సంగీత దర్శకుడు రధన్. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేదీని ప్రకటించనున్నారు.



# మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సంతాన ప్రాప్తిరస్తు'

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా సంతాన ప్రాప్తిరస్తు సినిమా ఇవాళ హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సినిమాను మధుర ఎంటర్‌టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్‌ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సంతాన ప్రాప్తిరస్తు సినిమా తెరకెక్కనుంది. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ, మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చిత్రమిది. ఇవాళ ఫ్యామిలీ ఆడియెన్స్‌కు రావడం లేదు. వాళ్లను రప్పించేలా మూవీ పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ నచ్చేలా ఉంటుంది. ఎంటర్ టైన్‌మెంట్ ఉంటూనే ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తున్నాం. నిర్మాతలు మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు మా సినిమా సంతాన ప్రాప్తిరస్తు లాంఛనంగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ముహుర్తపు సన్నివేశానికి కెమెరా స్విచ్చాన్ చేసిన అంబికా కృష్ణగారికి, క్లాప్ నిచ్చిన వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన



వెంకట రామరాజుకి కృతజ్ఞతలు. వచ్చే నెల 8వ తేదీ నుంచి మా సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. హైదరాబాద్, వరంగల్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుపుతామన్నారు.
నటీనటులు- విక్రాంత్, చాందీనీ చౌదరి, వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం, మురళీధర్‌గౌడ్, జీవన్ కుమార్, తాగుబోతు రమేష్, రచ్చ రవి తదితరులు.
టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్- అశ్వత్ భైరి, కె.ప్రతిభ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ - శివకుమార్ మచ్చ, సినిమాటోగ్రఫీ-మహి రెడ్డి పండుగుల, మ్యూజిక్ డైరెక్టర్ - సునీల్ కశ్యప్, డైలాగ్స్-కల్యాణ్ రాఘవ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్- ఎ.మధుసూదన్ రెడ్డి, స్టోరీ, స్క్రీన్‌ప్లే - సంజీవ్ రెడ్డి,షేక్‌దావూద్ జి, పబ్లిసిటీ డిజైన్-మాయాబజార్, పీఆర్ఓ- జీఎస్‌కే మీడియా (సురేష్-శ్రీనివాస్), ప్రొడ్యూసర్స్- మధుర శ్రీధర్ రెడ్డి, నిర్విహరిప్రసాద్ రెడ్డి, డైరెక్టర్- సంజీవ్‌రెడ్డి.

# రాలుతున్న 'సినీ' సుమాలు

## నెల రోజుల్లో ఆరుగురు మృతి ఆకస్మిక మరణాలే ఎక్కువ

సినీ, టివి పరిశ్రమల్లో జరుగుతున్న వరుస మరణాలు వారి కుటుంబాల్లోనూ, పరిశ్రమలోనూ విషాద ఛాయల్ని మిగులుస్తున్నాయి. మొన్న భోజ్‌పూరి నటి అమృతా పాండే, అనంతరం తెలుగు దర్శకుడు సూర్యకిరణ్, అటుపై మొగలిరేకులు నటుడు పవిత్ర నాధ్, తరువాత సీరియల్ నటి జయరామ్, నిన్న మెకప్‌మేన్ చుక్కా చెన్నయ్య, తాజాగా సీరియల్ నటుడు చంద్రకాంత్. ఇటీవలె వివిధ కారణాలతో చనిపోయిన వీరంతా సినిమా, టీవీ పరిశ్రమల్లో పని చేస్తున్న వారే. నెల రోజుల వ్యవధిలో ఈ ఆరు మరణాలు సంభవించడంతో సినిమా, సీరియల్ ఇండస్ట్రీలో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి. వీరందరూ ఆత్మహత్య, హత్య, రోడ్డు ప్రమాదం, అనారోగ్య సమస్యలు వంటి కారణాలతో కన్నుమూశారు. కాగా సినీ నటులు, ఇతర నిపుణుల ఆత్మహత్య వెనుక డిప్రెషన్, పని ఒత్తిడి వంటి కారణాలుంటాయని మానసిక వైద్యులు విశ్లేషిస్తున్నారు.

### ఆత్మహత్యకు పాల్పడ్డారు..

'త్రినయని' సీరియల్ ద్వారా ప్రేక్షకులలో బాగా పేరుగాంచిన నటుడు చంద్రకాంత్ ఆత్మహత్య టీవీపరిశ్రమలో విషాదచాయల్ని మిగిల్చింది. ఇటీవలె రోడ్డు ప్రమాదంలో చంద్రకాంత్ గాయపడగా, అతని సహనటి పవిత్రా జయరామ్ మరణించిన విషయం తెలిసిందే. కాగా అతనికి భార్యాపిల్లలు ఉన్నా గానీ పవిత్రా జయరామ్‌తో ఉన్న బంధం వల్లే చంద్రకాంత్ తన అపార్ట్‌మెంట్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. 'రాధమ్మ పెళ్లి', 'కార్తీక దీపం', వంటి సూపర్ హిట్ సీరియల్స్‌తో తన కెరీర్‌ని పటిష్టం చేసుకున్న చంద్రకాంత్ ఎంతో బిజీ ఆర్టిస్ట్ అయ్యాడు. కాగా ఇటువంటి సమయంలో అతడు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. తీవ్రమైన ఒత్తిడితో ప్రముఖ భోజ్‌పూరి నటి అమృతా పాండే ఆత్మహత్యకు పాల్పడింది. బీహార్‌లోని భగల్‌పూర్‌లో తన అపార్ట్‌మెంట్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని శవమై కనిపించింది. ముంబైలోతన భర్తతో కలిసి జీవిస్తున్న అమృతాపాండే బంధువుల వివాహానికి భగల్‌పూర్‌కి వెళ్లింది. ఐతే గత కొంతకాలంగా ఆమె డిప్రెషన్‌లో ఉన్నట్లు, మరికొన్ని మానసికసమస్యలతో బాధపడినట్లు తెలిసింది. భోజ్‌పురీ భాషలో ఆమె నటించిన తొలి చిత్రం 'దివానాపన్' మంచి విజయం సాధించడంతో ఆమె కెరీర్ పరంగా తారా స్థాయికి చేరింది.బోరబండలోని కార్మికనగర్ ప్రధాన రహదారి వద్ద నిమ్స్ మైదానంలో గుర్తు తెలియని యువకుడు రక్తపు మడుగులో విగత జీవిగా పడున్నాడు. మే 15వ తేదీ ఉదయాన్నే అటుగా ద్విచక్రవాహనంపై వెళ్తున్న స్థానికులు అతడిని గమనించి పోలీసులకు సమాచారమందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఆర్ నగర్ పోలీసులు హత్యకు గురైనది సినిమా ఇండస్ట్రీలో మేకప్ ఆర్టిస్టుగా పని చేసే చుక్కా చెన్నయ్య(30)గా గుర్తించారు. కాగా అతడు ముందురోజు అర్ధరాత్రి హత్యకు గురైనట్లు తెలిసింది. గుర్తుతెలియని దుండుగలు కత్తులతో దాడి చేసినట్లు స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసు ట్రాకర్ డాగ్స్ వాసన పసిగడుతూ నిందితులు పరారయిన దిశగా వంద మీటర్ల మేరకు వెళ్లాయి. అనంతరం జనసంచారం వల్ల వారి ఆచూకీ కనుమరుగవ్వడంతో పోలీసు డాగ్ దిశని మార్చలేదు. కాగా ఇటీవలె నిందితులు పోలీసులకు చిక్కినట్లు సమాచారం. మరోపక్క అనారోగ్య సమస్యల కారణంగా మొగలి రేకులు సీరియల్ నటుడు పవిత్రనాథ్, దర్శకుడు సూర్యకిరణ్ మృతి చెందారు. శ్వాస పరమైన ఇబ్బందులతో అవస్థ పడిన పవిత్ర నాథ్ ఆరోగ్య పరిస్థితి కార్డిక్ అరెస్ట్‌కు దారితీయడంతో ప్రాణాలు విడిచాడు. పచ్చకామెర్ల వ్యాధి వల్ల లివర్ దెబ్బతినడంతో పాటూ గుండె పోటు రావడం వల్ల ప్రముఖ నటి కళ్యాణి మాజీ భర్త, హీరో సుమంత్‌తో 'సత్యం' వంటి సూపర్‌హిట్ ఇచ్చిన దర్శకుడు, బిగ్‌బాస్ నాలుగో సీజన్ కంటెస్టెంట్ సూర్యకిరణ్ అమరుడయ్యాడు.



# ఇంట్లో చెప్పకుండా వచ్చిన ఇద్దరు మైనర్ బాలికలను సేవ్ చేసి తల్లిదండ్రులకు అప్పగింత

అనంతపురం న్యూటౌన్, మే 20 ప్రభాతవార్త

ముంబై నుంచి ఇద్దరు మైనర్ బాలికలు ఇంట్లో చెప్పకుండా వచ్చి నందున వారిని సేవ్ చేసి వారి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన నగరంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు.. శుక్రవారం గుంతకల్ ఆర్పిఎఫ్ వారి సమాచారం రాత్రి 8 గంటలకు ఉద్యాన్ ఎక్స్ప్రెస్ ట్రైన్‌లో ఇద్దరు మైనర్ బాలికలు ఇంటి నుంచి పారిపోయి వచ్చారనికొద్ది సేపట్లో గుంతకల్లు జంక్షన్‌కు చేరుకున్న తరువాత గుంతకల్ ఆర్పిఎఫ్ వారు సిడబ్ల్యూసి చైర్ పర్సన్, మేడా రామలక్ష్మికి, చైల్డ్ హెల్ప్‌లైన్‌కు 1098కు సమాచారమిచ్చారు. చైర్పర్సన్ డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌కి సమాచారం ఇవ్వగా వారి ఆదేశాల మేరక ఈ విషయాన్ని గుంతకల్లు ఆర్పిఎఫ్ ఎస్ఐకి కాల్ చేసి తెలుపగా వారు స్పందిస్తూ బాలికలను రెస్క్యూ చేస్తామని తెలిపారు. తర్వాత ట్రైన్ గుంతకల్ రాగానే బాలికలను రెస్క్యూ చేసి వారిని విచారించగా వారిది ముంబై అని తెలిపారు.

ఎందుకు ఒంటరిగా ఉన్నారని విచారించగా నేను ఇంట్లో ఎవరికి చెప్పకుండా బెంగుళూరు చూడటానికి వెళ్తున్నామని తెలిపారు. తర్వాత ఈ సమాచారాన్ని ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవికి, బాలల సంక్షేమ సమితి డిసిపిఓకి తెలిపిన తర్వాత ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆర్పిఎఫ్ఎస్ఐ, పోలీసు వారు సిడబ్ల్యూసి వారితో కోఆర్డినేట్ చేసుకొని పిల్లలు ఇద్దరినీ పోలీస్ ఎస్కార్ట్‌తో అనంతపురం బాల సదనంలో షెల్టర్ ఇవ్వడం అయింది. ఆదివారం ఈ బాలికల తల్లిదండ్రులు అనంతపురంలోగల ఐసిడిఎస్ పిడి ఆఫీస్‌కి రాగా, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పిల్లలి ద్దరికీ పిడి ఇలా ఇల్లు వదిలి రావడం క్షేమం కాదని, ఒక వేళ ట్రాఫికర్స్ చేతికి దొరికితే జీవితం చాలా దుర్భంగా ఉంటుందని తెలిపారు. మరొక్కొ సారి ఇలా ఒంటరిగా రాకూడదని, కౌన్సిలింగ్ ఇవ్వడం జ రిగింది.



తల్లిదండ్రులకు మైనర్ బాలికను అప్పగిస్తున్న దృశ్యం

సోమవారం బాలి కలను, వారి తల్లిదం డ్రులను బాలల సంక్షేమ సమితి వారి ముందు హాజ రుపరచగా సిడబ్ల్యూసి కమిటీ వారు, వీరికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. తర్వాత వీరికి సంబంధించి ముంబై పోలీస్ వారితో కూడా సిడబ్ల్యూసి కమిటీ వారు మా ట్లాడారు. అనంతరం ఇలా ఇల్లు వదిలి పెట్టి రావడం తప్పు అని, ఇలా రావడం వల న చాలా ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని తెలిపారు. పిల్లలను వారివారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, సిడబ్ల్యూసి మెంబర్స్ కావే ఎశ్వరి, ఓబులపతి, పిడి శ్రీదేవి, డిసిపిఓ మంజునాథ్, పిఓ ఐసి వెంకటేశ్వరి, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ కృష్ణమాచారి, సిహెచ్ఎల్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మిలు పాల్గొన్నారు.

# పురాతన కట్టడాల ప్రాముఖ్యతను వెలుగులోకి తీసుకురావాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 20 ప్రభాతవార్త

జిల్లాలోని పురాతన కట్టడాల ప్రాముఖ్యతను వెలుగులోకి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శనల శాలల శాఖ, ఇంటాక్ సంస్థలతో జిల్లాలో పురాతన కట్టడాల ప్రాముఖ్యతను వెలుగులోనికి తీసుకువచ్చేందుకు, ఆయా కట్టడాల చరిత్రను అక్షరబద్ధం చేసి బావితరాలకు ఏ విధంగా అందించగలం అనే అంశంపై జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చారిత్రక ప్రాధాన్యత పొందిన స్థలాలు, భవనాలు, కట్టడాలు తదితర వాటిపై ఆర్కియాలజీ, చరిత్రపై మక్కువ వున్న ఇంటాక్ సభ్యులు పరిశోధన జరపాలన్నారు. వాటి యొక్క చారిత్రక ప్రాధాన్యతను వెలుగులోకి తీసుకువచ్చి పుస్తక రూపంలో ముద్రించినట్లు అయితే అందరికి అందు బాటులోకి వచ్చి చారిత్రక ప్రాధాన్యత పొందిన స్థలాలు, భవనాలు, కట్టడాలు తదితర వాటిపై అందరికి అవగాహన కలుగుతుందని వాటిని కాపాడుకో వడానికి వీలవువుతుందన్నారు. జిల్లాకు వచ్చిన వారికి జిల్లా చరిత్ర గురించి, చారిత్రక ప్రాధాన్యత పొందన స్థలాలు, భవనాలు, కట్టడాలు, తదితర వాటి గురించి తెలియచేసేలా చూడాలన్నారు. ఇందుకోసం జిల్లా టూరిజం కౌన్సిల్‌ని ఏర్పాటు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్



ఎస్ఎస్‌బి జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ రమేష్‌నారాయణను సన్మానిస్తున్న కలెక్టర్

చేయాలని, ఆర్కియాలజీ, ఇంటాక్ సభ్యులు ఒక టీంగా పనిచేయాలని సూ చించారు. జిల్లాకు పేరు తీసుకువచ్చేందుకు అందరూ కలిసి పనిచేయాలని, జిల్లా సంస్కృతిని పరిరక్షించు కోవాలన్నారు. జిల్లాకు సంబం ధించి పూర్తి వివరాలతో ఒక యాప్ ను సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, పురావస్తు , ప్రదర్శనల శాలల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి.రజిత, టెక్నికల్ అసిస్టెంట్ మహేం ద్రనాయుడు, ఇంటాక్ కో కన్వీనర్ చంద్రహాస్‌రెడ్డి, లైఫ్ మెంబర్ డాక్టర్ రమేష్‌నారాయణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# పంచముఖ కవచాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, మే 20 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వ రస్వామి సోమవారం పంచముఖ కవచాలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో పాటు వెండి పంచ ముఖకవచాలంకరణతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకు మార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ,



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని అలంకరించిన దృశ్యం



రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయా నికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఇసుక అక్రమ త్రవ్వకాలు జరిగితే పిర్యాదుచేయవచ్చు - జిల్లా కలెక్టర్

బుక్కరాయసముద్రం, మే 20 ప్రభాతవార్త

జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక త్రవ్వకాలు జరిగితే పిర్యాదుచేయవచ్చనని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు.సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిధిలోని కొర్రపాడు వద్దనున్న ఇసుక డిపోను తనిఖీచేశారు.ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. ఎక్కడైనా ఇసుక అక్రమ త్రవ్వకాలు జరిగితే ఫిర్యాదుచేయవచ్చుని వెంటనే చర్యయలు తీసుకోవడం జరుగుతుం దన్నారు.ఫిర్యాదులకోసం టోల్‌ఫ్రీ నంబర్ కూడ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మైన్స్ డిడి నాగయ్య,గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్‌రెడ్డి,మైన్స్





ఇసుక రీచ్‌లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

ఎజి ఆదినారాయణ, జిల్లా శాండ్ కమిటి మెంబర్లు సంబంధిత అదికారులు తదితిరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ తనిఖీ చేసిన అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

## - ఇసుక సరఫరాపై నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు

అనంతపురం, మే 20 ప్రభాతవార్త బ్యూరో

ఇసుక రీచ్‌పై నిత్యం నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ అధికారులు,పోలీసులను ఆదేశించారు. సోమవారం పెద్దపప్పూరు మండల కేంద్రంలోని పెన్నా నదిలో ఉన్న సర్వే నెంబర్ 1లో ఇసుక రీచ్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సోమవారం మైన్స్, గ్రౌండ్ వాటర్ అధికారులు, తహశీల్దారు, పోలీసులు, జిల్లా శాండ్ కమిటీ మెంబర్లతో కలిసి ఇసుక రీచ్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇసుక రీచ్‌లలో ఎలాంటి అక్రమ తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు రాత్రికి కూడా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని, చెక్‌పోస్ట్ పాయింట్లను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు. సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రీచ్‌లో ఇసుక నాణ్యత ఎలా ఉంది, ఇక్కడ ఎంత క్వాంటిటీ ఉంది, ఇక్కడ ఎవరైనా అక్రమ తవ్వకాలు చేస్తున్నారా అంటూ పలు వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దపప్పూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అధికరులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తే జరిమానా విధించడం, ఎఫ్ఐఆర్ నమోదు చేయడం, వాహనాలను సీజ్ చేయడం చేయాలన్నారు. ఇప్పటిదాకా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, ఎలాంటి చర్యలు తీసుకున్నారు. తదితర వివరాలపై రిపోర్టు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైన్స్ డిడి నాగయ్య, సెబ్ అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్‌రెడ్డి, మైన్స్ ఏజి ఆదినారాయణ, తహశీల్దారు రాజశేఖర్, ఏఎస్ఐ మహదేవ్, ఆర్ఐ రామాంజులరెడ్డి, జిల్లా శాండ్ క మిటీ మెంబర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఐఎస్ఎఫ్ రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షులు గగన్ దీప్ సింగ్‌ను హత్య చేసిన నింధితులను శిక్షించాలి

## - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గగన్ దీప్ సింగ్ చిత్రపటానికి నివాళులు

అనంతపురం న్యూటౌన్, మే 20 ప్రభాతవార్త

ఏఐఎస్ఎఫ్ రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షులు గగన్‌దీప్‌సింగ్‌ను రాజస్థాన్ రాష్ట్రంలోని శ్రీగంగానగర్ జిల్లాలో ఒకటో తేదిన గుర్తు తెలియని వ్యక్తులు హత్య ప్రయత్నం చేయడం జరిగింది. మే 15వ తేదిన గగన్ దీప్ సింగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. గగన్ దీప్ సింగ్ చిత్రపటానికి సిపిఐ అనంతపురం జిల్లా కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్‌బాబు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు రమణయ్య, కుళ్లాయిస్వామిలు మాట్లాడుతూ.. గగన్ దీప్ సింగ్ అనే విద్యార్థి కార్యకర్త, ఆల్ ఇండియా స్టూడెన్స్ ఫెడరేషన్ (ఎఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్నారు. రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్ జిల్లాలో మే 1, 2024న కొంత మంది అనుమానస్పద వ్యక్తులు హత్య ప్రత న్నం చేయడం జరిగిందన్నారు. తక్షణమే ఈ ఘటనపైన విచారణ జరిపి ఆధా రాలు సేకరించి దోషులను కఠి నంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నా మన్నారు. లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్య ంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్య దర్శిలు మంజునాథ్, ఉమా మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నాయకులు ఆనంద్ సమీర్, యుగంధర్, ఇలియాజ్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



గగన్ దీప్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ఆహ్వానం

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 20 ప్రభాతవార్త

10వతరగతి ఫలితాల్లో 550 మార్కులుపైగా సాధించిన బలిజ విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 26వతేదీన ప్రతిభా పురస్కారాలు అందచేయనున్నట్లు రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు మున్నానగర్ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో 10వతరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 550 మార్కులుపైగా సాధించిన బలిజ విద్యార్థులకు ఈ ప్రతిభా పురస్కారాలు అందచేస్తామని ఇందుకోసం విద్యార్థులు టిసి లేదా కుల ధృవీకరణ పత్రాలు, మార్కుల జాబితా, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్‌ఫోటోలు సంఘం కార్యాలయంలో నేరుగా కానీ పోస్టు ద్వారా గాని ఈ నెల 24వతేదీలోపు అందచేయాలని ఆయన సూచించారు. మరిన్న వివరాలకు 9550616003, 9866419693, 9247792567, 9490180177కు సంప్రదించాలని ఆయన తెలియచేశారు.

# పెట్రోల్, డీజిల్, ఇతర పేలుడు పదార్థాలు క్యాన్లలో సరఫరా చేయరాదు - సిఎస్‌డిటి రాజశేఖర్

శింగనమల, మే 20 ప్రభాతవార్త

జిల్లాలోని అందరు పెట్రోల్ యాజమాన్యం సాధారణ ఎన్నికలు 2024 దృష్ట్యా ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తేది నుంచి 15 రోజుల పాటు అనగా 19-06-2024వ తేది వరకు శాంతి భద్రతలను పరిరక్షించడంలో భాగంగా పెట్రోల్ బంకుల యజమాన్యాం పెట్రోల్, డీజిల్‌లను వాహనాలకు మాత్రమే అందించాలని సిఎస్‌డిటి రాజశేఖర్ తెలిపారు. ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి బంకుల యాజమా న్యాలు బాటిల్స్, డ్రమ్ములు, క్యాన్లు, ఇతర పాత్రలలో పెట్రోల్ డీజిల్ సర ఫరా చేసి జిల్లాలో ఏదేని ప్రాంతంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుటకు కారణమైనచో ఆ పెట్రోల్ బంక్ లైసెన్స్‌కు సంబంధించి 26(2) నిబంధనలను అతిక్రమించినట్లు అగును, కావున పెట్రోల్, డీజిల్‌లను వాహ నాలకు మాత్రమే సరఫరా చేయాలి, లేని పక్షంలో మీ బంకు లైసెన్స్‌ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరిస్తున్నట్లు, మీ పరిదిలో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంల ప్రత్యేక నిఘా ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# కిమ్స్ సవీర ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ హెల్త్ స్కీమ్ సౌకర్యం

అనంతపురం కల్చరల్, మే 20 ప్రభాతవార్త

కిమ్స్ సవీర ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ హెల్త్ స్కీమ్ సౌకర్యం కలదని సవీర ఇన్స్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ (కిమ్స్ సవీరా ఆసుపత్రి) అనంతపురం ప్రైవేట్ ఆసుపత్రి సిఇఓ ఒ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు రీయెంబర్స్ మెంట్, ఇన్సూరెన్స్ సౌకర్యంక లదని తెలిపారు. ఆసక్తి గలవారు కిమ్స్ సవీర ఆసుపత్రి అనంతపురంలో సంప్రదించాలని సిఇఓ కోరారు.

# నగరంలో ఉన్న కాలువలు, వంతెనలను శుభ్రం చేయాలి - సీపీఎం డిమాండ్

అనంతపురం అర్బన్, మే 20 ప్రభాతవార్త

నగరంలో ఉన్న కాలువలు, వంతెనలు అపరి శుభ్రంగా ఉన్నాయని, వాటిని వెంటనే శుభ్రం చేయించాలని సిపిఎం నాయకులు నగర కార్యదర్శి రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు నగర మున్సిపల్ కమిషనర్ మేఘ స్వరూప్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. నగరంలో ఉన్న మురికి కాలువల్లో చెత్తాచెదారాన ఇన, పూడికను తీసివేయాలని కోరారు. ఈ మేరకు కమిషనర్ తెలియజేస్తూ.. ఎక్కడ సమస్య ఉన్నదో తెలియజేయాలని కోరగా రిషితా పబ్లిక్ స్కూల్ దగ్గర బ్రిడ్జి దగ్గర, కృష్ణా టాకీస్ బ్రిడ్జి దగ్గర, కేర్ అండ్ క్యూర్ ఆసుపత్రి దగ్గర ఉన్న వంతెనలలో చెత్త ఎక్కువగా పేరుకుపోయి ఉందని వెంటనే వీటిని బాగు చేయాలని కోరారు. కమిషనర్ స్పందించి ఈ పనులన్నీ స్పెషల్ డ్రైవ్ చేపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు ప్రకాష్ మసూద్, జీవ, వెంకటేష్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

# దళిత టీచర్‌పై దురుసుగా వ్యవహరించిన ఏపిఓను సస్పెండ్ చేయాలి

అనంతపురం న్యూటౌన్, మే 20 ప్రభాతవార్త

దళిత టీచర్ ఆంజినేయులపై దురుసుగా ప్రవర్థిం చిన సమగ్ర శిక్ష ఏపిఓ జె.నారాయణస్వామిని సస్పెండ్ చయాలని ఆర్ఐఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా.హెచ్. రామ చంద్ర సోమవారం డిఈఓను కలిసి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనను ఏపిఓ దురుసుగా ప్రవర్తించి అవ మాన పరిచారని బాధిత దళిత టీచర్ ఆంజి నేయులు తమ దృష్టికి తీసు కొచ్చారన్నారు. దళిత టీచర్ ప్రవర్తించిన ఏపిఓను సస్పెండ్ చేయాలని ముందు నుంచి డిమాండ్ చేస్తు న్నామన్నారు. అయితే అధికారులు మాత్రం ఏపిఓ తోపాటు బాధిత దళిత టీచర్‌పై కూడా ఆర్టికల్ ఆఫ్‌చార్జెస్ ఫ్రేమ్ చేయడాన్ని ఆర్ఐఎఫ్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కావున ఏపి ఓను వెంటనే సస్పెండ్ చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు, నారాయణస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



డా.హెచ్.రామచంద్ర

# ఫ్యామిలీ క్లబ్ పై భారత్ సిక్సర్లు భారి విజయం

## - ఏడిసిఏ సెక్రటరి మధు ఆచారి

అనంతపురం క్లాక్‌టవర్,మే 19,ప్రభాతవార్త: అనంతపురం క్రికెట్ లీగ్ సీజన్-2 ఫైనల్స్‌లో భారత్ సిక్సర్లు.బి.గ్రౌండ్‌లో భారత సిక్సర్లు వర్సెస్ ఫ్యామిలీ క్లబ్ మధ్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచిన బారత సిక్సర్లు బ్యాటింగ్ ఎంచుకున్నారు.భారత్ సిక్సర్లు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేశారు.బ్యాటర్ వీరారెడ్డి 43 బంతుల్లో 67 పరుగులు,హరి శంకర్‌రెడ్డి 13 బంతుల్లో 43 పరుగులు చేశారు.హరి శంకర్‌రెడ్డి ఒకే ఓవర్‌లో 5 సిక్సర్లు సాధించాడు.అనంతరం ఫ్యామిలీ క్లబ్ 19.1 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేశారు.భారత్ సిక్సర్లు 89 పరుగుల తేడాతో విజయం సాధించారు.ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కెూచ్ వీరారెడ్డికి రాజస్థాన్ మాజీ రంజీ ట్రోఫీ ప్లేయర్,ఎన్‌సిఏ ఫాస్ట్ బోలింగ్ కోచ్ క్రిష్ణ కుమార్ ప్రధానం చేశారు.కె.మధు ఆచారి ఏడిసిఏ సెక్రటరీ,ఫ్యామిలీ క్లబ్ షోయబ్ ఖాన్,కెప్టెన్ మరియు రంజీ ట్రోఫి ప్లేయర్.నేడు ఫైనల్ భారత్ సిక్సర్లు వర్సెస్ అనంత రైజింగ్ స్టార్స్ మధ్య ఉదయం 9 గంటలకు జరుగును.ఏసిఎల్ ఫైనల్స్ కోసం రాయల సీమ కింగ్స్ స్పాన్సర్‌షిప్ ప్రకటించింది.మ్యాన్ ఆఫ్ ద టోర్నమెంట్ 30 వేలు,ఆరెంజ్ క్యాప్ హోల్డర్ 15 వేలు,పర్పుల్ క్యాప్ హోల్డర్‌కు 15 వేలు ప్రకటించారు.



మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకుంటున్న దృశ్యం

# సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లను తనిఖీ చేసిన అధికారులు

అనంతపురం రూరల్,మే 20 ప్రభాతవార్త:

అనంత నగరంలోని హిమబిందు,కృష్ణ ట్రేడర్స్,విజయ ఆగ్రో ఏజెన్సీస్,నందిశ్వర ఏజెన్సీస్‌లోని సీడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఉమామశ్వరమ్మ,ఏడిఏ రవి తనిఖీ చేసి వాటిలో గల విత్తన వేరుశనగ కాయాల విత్తన నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తన వేరుశనగ కాయాలను సకాలంలో అందజేస్తామన్నారు. విత్తన వేరుశనగ కాయాల పంపిణీలో ఎక్కడ ఎటువంటీ పోరపాట్లు జరుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రైతుల దరికి రైతు భరోసా కేంద్రాల్లోనే విత్తన వేరుశనగ కాయలను అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓలు శశికళ, సాయిలక్ష్మి, సునీత, ఏఈఓ మురళికృష్ణ, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విత్తన వేరుశనగ కాయాలను పరిశీలిస్తున్న అధికారులు

# కదిరి సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలు - డిఎస్పీ శ్రీలత

కదిరి, మే 20 ప్రభాతవార్త

కదిరి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లు కదిరి డిఎస్పీ శ్రీలత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కదిరి సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్‌యాక్ట్ అమలు చేశామన్నారు. ఈ యాక్ట్ ప్రకారం ప్రజలు, రాజకీయ పార్టీలు, ఇతర ఏ ప్రజా సంఘాలు ముందస్తు అనుమతి లేనిదే, ఎటువంటి సభలు, సమావేశాలు,ర్యాలీలు, ధర్నాలు నిర్వహించరాదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పై చర్యలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని డిఎస్పీ తెలిపారు.

# రైతులకు నాణ్యమైన విత్తన వేరుశనగ పంపిణీ చేస్తాం

## - మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్

శింగనమల, మే 20 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా రైతులకు నాణ్యమైన విత్తన వేరుశనక్కాయలు పంపిణీ చేస్తామని మండల వ్యవసా య అధికారి ఎన్.అన్వేష్ కుమార్‌తెలిపారు. సోమ వారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు వేరుశనగ రాయితీ విత్తనం కొరకు 395 మంది రైతులు, 354 క్వింటాళ్ల కొరకు పేర్లు నమోదు చేయించుకున్నారని, ఇప్పటి వరకు 600 క్వింటాళ్లు కె-6 రకం విత్తనం మండలంలోని రైతు భరోసా కేంద్రాలకు చేరినట్లు ఆయన తెలిపారు.



విత్తన వేరుశనక్కాయల నాణ్యతను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

# రైతుల సమస్యలను పరిష్కరించాలంటూ బీజేపీ రైతుమోర్చా ప్రతిఘటన

బళ్లారి, మే20, ప్రభాతవార్త; రాష్ట్ర ప్రభుత్వం రైతులపరంగా ఉన్న యోజనలు రద్దు చేసిందని, తక్షణమే వాటిని జారీలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ జిల్లా బీజేపీ రైతు మోర్చాకు చెందిన వందలాది మంది పదాధికారులు డి.సి.కార్యాలయంలో ప్రతిఘటన చేపట్టారు. గతంలో తమ బీజేపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కలిసి వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత సంక్షేమ యోజనలు రైతుల కోసం జారీలోకి తెచ్చిందని, ప్రస్తుతం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సదరు యోజనలను రద్దు చేసిందని, తీవ్ర కరువు పరిస్థితి కారణంగా నష్టాల్లో ఉన్న రైతుల్ని ఆదుకునేందుకు తిరిగి జారీలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జిల్లాధికారి కార్యాలయం వద్ద బీజేపీ రైతుమోర్చా జిల్లాధ్యక్షుడు జి.ఐనాథ్‌రెడ్డి నేతృత్వంలో వందలాది మంది రైతుమోర్చా నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లాధికారికి వినతి పత్రం అందజేసిన వారు, రైతు ఉత్పాదక సంస్థలకు నిధులు కల్పించకపోవడం పట్ల సమాచారం తెలిపిన వారు రైతుల సంకష్టాలకు స్పందించాలని కోరారు. రైతు ఉత్పాదక సంస్థలు కర్ణాటక రాష్ట్రంలోని రైతులకు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని, రైతులకు అవస రమైన పరికరాలు ఎఫ్‌పీవో ద్వారా తెప్పించుకునేవారని, రైతులు పండించిన పంటలు సంరక్షించి తిరిగి ఎఫ్‌పీఓ ద్వారా టర్నోవర్ చేసుకునేవారని, మధ్యలో దళారీల సమస్యలు ఉండేవికావని, రైతులకు ఎంతో అనుకూలంగా ఈ యోజనలు ఆచరణలో ఉండేవని, గతంలో యడియూరప్ప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎఫ్‌పీవోలకు రూ.150 కోట్ల నిధులు కేటాయించారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని, దీంతో ఎఫ్‌పీవోలు మూతపడే స్థాయికి చేరుకున్నాయని, ఎఫ్‌పీవోల నుంచి 10 లక్షలకు పైగా, 12 వేల రైతు ఉత్పాదక సంస్థలకు నష్టం జరుగుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కంతుల్లో రూ.4 వేలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన కృషి సమ్మాన్ యోజనను రద్దు చేసిందని, రైతుల పిల్లలకు అందజేసే విద్యానిధి యోజన, రూ.1500 రైతుశక్తి యోజన, కృషి భూసిరి యోజనలు కూడా రద్దు చేశారన్నారు. చివరికి రైతులకు కరవు పరిహారం కూడా సక్రమంగా చెల్లించడంలేదని ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన రైతుపర యోజనలు తిరిగి అమలులోకి తీసుకురావాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని ఐనాథ్‌రెడ్డి హెచ్చరించారు.



ప్రతిఘటన చేస్తున్న బీజేపీ రైతుమోర్చ కార్యకర్తలు

# రైతుల రుణమాఫీ చేయాలంటూ ఏఐకేకేఎంఎస్ ప్రతిఘటన

బళ్లారి, మే20, ప్రభాతవార్త; కరవుతో పంటలు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం పంటల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐకేకేఎంఎస్ ఆధ్వ ర్యంలో వందలాది మంది రైతు లు ఆందోళన చేపట్టారు. స్థానిక గాంధీభవన్ నుంచి జిల్లా కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించిన ప్రదర్శనకారులు డి.సి. కార్యాలయంలో ప్రతిఘటన చేపట్టారు. సంఘం జిల్లాధ్యక్షుడు గోవింద్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు తాలూకాలతో పాటు రాష్ట్రంలోని 223 తాలూకాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించారు. అయితే ఇది కేవలం ప్రకటనగానే ఉన్నదని, కరవు పరిహార కార్యం కింద పంటల నష్ట పరిహారం చెల్లించాలని, అన్ని బ్యాంకుల్లోని రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 1920 గ్రామాల్లో తీవ్ర తాగునీటి సమస్య నెలకొన్నదని, దీనిని పరిష్కరించాలని, పశువులకు పశుగ్రాసం పంపిణీకి వీలుగా పశుగ్రాసం బ్యాంకులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నరేగా యోజన కింద ప్రతి కుటుంబానికి 200 పనిదినాలు కల్పించి, ప్రతిఒక్కరికీ రూ.600 కూలీ ధర చెల్లించాలని, అప్పుడే కరవు పరిస్థితిని ఎదుర్కొన్నట్లు అవుతుందని చెప్పారు. ఈ కార్యాలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి గురల్లి రాజా మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా కరవు పరిస్థితి నెలకొన్నదని, యుద్ధ ప్రాతిపదికన కరవు పరిహార చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం, ఈ దిశలో ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమని, కేంద్రంపై రాష్ట్రం, రాష్ట్రంపై కేంద్రం పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ కాలక్షేపం చేసుకుంటున్నాయని చెప్పారు. ఎన్నికల రాజకీయం కూడా చేస్తూ రైతుల్ని అలక్ష్యం చేశారని, తక్షణమే రైతుల ఆసరాకు నిలబడాలని విజ్ఞప్తి చేశారు. రూ.16 లక్షల కోట్లు శ్రీమంతుల రుణాలు మాఫీ చేసే కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి రైతులకు ఇచ్చేందుకు డబ్బు లేదా? అని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం కరవు పరిహార చర్యలను చేపట్టకపోతే ఉగ్ర పోరాటం రాష్ట్రంలోని రైతులు చేపడతారని హెచ్చరించారు. ఈ సందర్భంలో జిల్లా ఉపాధ్యక్షుడు బసన్న, జాయింట్ సెక్రటరీ ఖాసీంసాబ్, తాలూకా అధ్యక్షుడు ఈరన్న, కురుగోడు అధ్యక్షుడు లింగప్ప, కార్యదర్శి బసవరాజ్, జిల్లా సమితి సభ్యులు అనిల్, హొన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.



జిల్లాధికారి కార్యాలయంలో ప్రతిఘటన చేస్తున్న రైతులు